క్లుప్తంగా

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఒంగోలు అర్బన్: పేద కుటుంబంలో ఒకే రోజు ఇద్దరు మరణించడంతో విషయం తెలుసుకున్న సూర్యశ్రీ ట్రస్టు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందచేసింది. ఆదివారం తెలగతోటి భరత్ అనే రిపోర్టర్ కుటుంబంలో ఆయన భార్య సుదర్శి కవితగ్రేస్ క్యాన్సర్‌తో, తండ్రి ప్రభాకర్‌రావు గుండెపోటుతో ఒకేరోజు ఇద్దరు రైల్వేగేటు ప్రాంతంలో ఉన్న నివాసంలో మరణించారు. విషయం తెలుసుకున్న సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ బాష డాక్టర్ కాకాని దీపిక నుంచి రూ.5 వేలు, మరికొంతమంది దాతల సహకారంతో మొత్తం రూ.18,616 మొత్తాన్ని రిపోర్ట్‌కు అందచేశారు. నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మార్రెళ్ల సుబ్బారావు, కొల్లా మధు, నేరళ్ల శ్రీనివాసరావు ఉన్నారు.

ఎస్ఎస్ ట్యాంకులకు సాగర్ నీరు


సాగర్ నీటిని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం సాగర్ నీరు నగరంలో రెండు ఎస్ఎస్ ట్యాంకులకు వచ్చి చేరుతోంది. గత 12 రోజులుగా రామతీర్థం నుంచి జలాలు వదిలారు. ఆదివారం నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వర రావు సాగర్ కాలువ పొడవునా పర్యటించారు. ఎక్కడైనా అడ్డంకులు ఉన్నాయా అని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజి ట్యాంక్-1లో గరిష్ట నీటి నిల్వ 1950 మిలియన్ లీటర్లకు గాను 1147.74 మిలియన్ లీటర్లు ఉన్నాయన్నారు. రెండో సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌లో గరిష్ట నీటి నిల్వ 3750 మిలియన్ లీటర్లగాను 3016.32 మిలియన్ లీటర్లు నీటి నిల్వ ఉన్నాయన్నారు. ప్రస్తుతం నగర ప్రజలకు 71.76 శాతం మేర ఎస్ ఎస్ ట్యాంకుల్లో నీటి మట్టం ఉందన్నారు. నీటి అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఈ నీటిని విడుదల చేయించినట్లు కమిషనర్ వివరించారు.

అభాగ్యులకు అన్నదానం


భోజనాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

కొత్తపట్నం: భిక్షాటన చేసే వృద్ధులు, వికలాంగులకు, చిన్న పిల్లలకు మదర్ థెరిసా హెల్పింగ్ ఆర్గనైజేషన్ టీం ఆధ్వర్యంలో ఆదివారం ఆహార పొట్లాలు అందించారు. ఆటో మోటినెస్ మల్టీ బ్రాండ్ కార్ వర్క్‌షాప్ మేనేజర్ మిట్నసల రాజేంద్ర సొంత నిధులు హెచ్చించారు. మిట్నసల రాజేంద్రకు, టీం వర్కర్లకు భిక్షాటన చేసే వృద్ధులు, వికలాంగులు కృతజ్ఞతలు తెలిపారు. టీం సభ్యులు ఆర్గనైజర్ డి.కేశవ, ఎం.సునీల్, డి.సుజిత్, ఎం.రాజ్ కుమార్, ఎం. చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్లు 1376

కొత్తపట్నం: పట్టభద్రుల ఓటర్లు 1376 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 77 మంది వినియోగించుకోనున్నట్లు తహసీల్దార్ బీవీ రమణారావు ఆదివారం తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అనంతరం స్థానిక బొమ్మిశెట్ట సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఎటువంటి అవాంఛన సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. జోనల్ ఆఫీసర్ బండ్లమూడి రమేష్‌బాబు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడు అరెస్టు

వెలిగండ్ల: అక్రమంగా మద్యం విక్రయించేందుకు మద్యం తీసుకెళ్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. బెల్టుషాపులో మద్యం విక్రయించేందుకు వెలిగండ్ల మద్యం షాపులో 92 మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు మార్గమధ్యంలో పట్టుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

వరిగడ్డి దగ్ధం

జరుగుమల్లి(సింగరాయకొండ): ట్రాక్టరులో తరలిస్తున్న వరిగడ్డికి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైన సంఘటన ఆదివారం జరుగుమల్లి మండలం చిర్రికూరపాడు గ్రామ పంచాయతీ సమీపంలో చోటుచేసుకుంది. టంగుటూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కథనం ప్రకారం.. చిర్రికూరపాడు సమీపంలో వరిగడ్డి కొనుగోలు చేసి కొండపి ప్రాంతానికి ట్రాక్టరులో తరలిస్తుండగా ప్రమాదం సంభవించిందన్నారు. రూ.18 వేల నష్టం వాటిల్లినట్లు రైతు పి.పున్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వచ్చి మంటలు ఆర్పామని ఎస్సై ఎ.రమణారెడ్డి తెలిపారు.

218 మందికి వైద్య పరీక్షలు

పామూరు: మండలంలోని బోడవాడలో అపోలో హస్పిటల్ వారితో చుండి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ నర్సింహారెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- గ్రాడ్యుయేట్ ఓటర్లు చీమకుర్తిలో 2009
- సంతనూతలపాడులో 2324 మంది ఓటర్లు
- టీచర్ ఓటర్లు చీమకుర్తిలో 126, సంతనూతలపాడులో 181
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం


సంతనూతలపాడులో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: ఎమ్మెల్సీ ఎన్నికలకు రెవెన్యూ అధికారులు పోలింగ్ బూత్‌లను సిద్ధం చేసి ఉంచారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని, సాయంత్రం 4 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చీమకుర్తి తహసీల్దార్ పి.మధుసూదన్‌రావు, సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఓటర్ల నమోదులో చీమకుర్తి మండలంకంటే సంతనూతలపాడు మండలం పైచేయిగా ఉంది. పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఓట్ల నమోదులో చీమకుర్తి మండలంలో 2009 ఓట్లు ఉండగా సంతనూతలపాడు మండలంలో 2,324 ఓట్లు నమోదయ్యాయి. ఉపాధ్యాయ ఓట్ల నమోదులో చీమకుర్తి మండలంలో 126 ఓట్లు మాత్రమే ఉండగా సంతనూతలపాడు మండలంలో 181 ఓట్లు నమోదయ్యాయి. చీమకుర్తి మున్సిపాలిటీ అయినప్పటికీ చీమకుర్తి మండలం కంటే సంతనూతలపాడు మండలంలో ఓట్ల నమోదు ఎక్కువగా ఉండటం గమనార్హం. చీమకుర్తి మండలంలోని మొత్తం ఓట్లకు గాను మూడు పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. పీఎస్ నెంబర్-52 పట్టభద్రులకు కేటాయించారు. ఈ బూత్‌లో మొత్తం 1045 మంది ఓటర్లను కేటాయించారు. పీఎస్ నెంబర్-53 పట్టభద్రులకు కేటాయించారు. ఈ పోలింగ్ బూత్‌లో మొత్తం 964 ఓట్లు కేటాయించారు. పీఎస్ నెంబర్-29 ఉపాధ్యాయ ఓటర్లకు కేటాయించారు. ఈ పోలింగ్ బూత్‌లో 126 ఓటర్లను కేటాయించారు. సంతనూతలపాడు మండలంలో కూడా మొత్తం మూడు పోలింగ్ బూత్‌లను జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పీఎస్ నెంబర్-50 పట్టభద్రులకు కేటాయించారు. ఈ బూత్‌లో 1188 మంది ఓటర్లు, పీఎస్ నెంబరు-51 పట్టభద్రులకు కేటాయించగా ఈ బూత్‌లో 1136 ఓటర్లను కేటాయించారు. పీఎస్ నెంబర్-28 ఉపాధ్యాయ ఓటర్లకు కేటాయించగా ఈ బూత్‌లో 181 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.


చీమకుర్తి జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో పోలింగ్ బూత్‌లు

మద్దిపాడు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. మూడు పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న సిబ్బందికి పోలింగ్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పోలింగ్ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల ఓట్లు 91 ఉండగా వారు 33వ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, పట్టభద్రుల ఓట్లు 1346 ఉండగా రెండు బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 58వ నంబర్ బూత్‌లో సీరియల్ నెంబర్ 1 నుంచి 700 మంది, 58 ఏ బూత్‌లో 701 నుంచి 1346 వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ప్రజలు గుంపులుగా చేరకూడదని తెలిపారు.

నాగులుప్పలపాడు: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికలకు మండలంలోని పోలింగ్ బూత్‌లు సర్వం సిద్ధం అయినట్లు తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటింగ్ కోసం మండల కేంద్రం నాగులుప్పలపాడులోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉపాధ్యాయుల కోసం 32 నంబరు పోలింగ్ బూత్, పట్టభద్రుల కోసం 56,57 నంబరు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఓట్లు 117, పట్టభద్రుల ఓట్లు 2102 ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రం సమీపంలో ఓటర్ల అవగాహన కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే టీజేఆర్

చీమకుర్తి: సంతనూతలపాడు జిల్లాపరిషత్ హైస్కూలులో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఆదివారం సాయంత్రం పరిశీలించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పి.చంద్రశేఖరరెడ్డిని గెలిపించుకోవడంలో పార్టీ నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

ఎన్నికల ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్

ఒంగోలు అర్బన్: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నేడు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం సాయంత్రానికి ఎన్నికల సామగ్రిని ఒంగోలు డివిజన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. స్థానిక పీవీఆర్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి సమగ్రిని సంబంధిత అధికారులు పరిశీలించుకుని ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్టమైన పోలిసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రక్రియను కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ డివిజన్‌ల వారీగా పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ జరగాలన్నారు. ప్రక్రియ గురించి ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు, కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మార్కాపురం డివిజన్‌లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.


పీవీఆర్‌లోని ఎన్నికల సామగ్రి తరలింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్


సంతనూతలపాడులో పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు


మద్దిపాడులో బూత్‌లను పరిశీలిస్తున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ


నాగులుప్పలపాడు: పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం


మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి కేకును తినిపిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పక్కన ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం చీమకుర్తిలోని బూచేపల్లి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మార్చి నెల 12 నాటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. ఒకరికొకరు తినిపించి పార్టీ వేడుకలను హర్షాతిరేకాల మధ్య జరుపుకున్నారు. పార్టీ ఆవిర్భావించిన నాటి నుంచి నేటి వరకు ప్రధాన ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. రానున్న 30 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలిస్తారనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మండల రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బాపతు వెంకటరెడ్డి, నలమల మాణిక్యం, స్థానిక కౌన్సిలర్‌లు తప్పెట బాబూరావు, గోపురపు చంద్ర, ఏ.రామబ్రహ్మం, ఎస్. దాని, మంచా హరికృష్ణ, సీహెచ్ మస్తాన్‌రెడ్డి, తెల్లమేకల యల్లయ్య, సూది శ్రీనివాసరావు, కూడలి మాలకొండయ్య, స్థానికులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడు ఎంపీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కన్వీనర్ మండవ అప్పారావు ఆధ్వర్యంలో ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి పని చేసిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఇకపై పార్టీ కోసం అంతా సమష్టిగా కృషి చేసి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జయకేతనం ఎగురవేసేలా పని చేయాలని కోరారు. మండల కన్వీనర్ మండ అప్పారావు మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పని చేస్తానన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు తేళ్ల భాగ్యలక్ష్మి పుల్లారావు, వైస్ ఎంపీపీ పైడి పాటి వెంకట్రావు, మోరబోయిన విజయలక్ష్మి సంజీవరావు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, జిల్లా పంచాయతీ విభాగం అధ్యక్షుడు నర్రా సురేష్, పొగాకు బోర్డు వైస్ చైర్మన్ మద్దా లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మజీద్, సహకార సంఘం అధ్యక్షుడు పూనాటి అప్పారావు, పిట్టల ఆంజనేయులు, లింగా రామకృష్ణారెడ్డి, మండవ బాల చంద్రమౌళి మందా చిన్నా, బొమ్మల రామాంజనేయులు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, మండవ నాగేశ్వరరావు పైనం ప్రభాకర్, నలమలపు సుబ్బారెడ్డి, జవ్వాజి లక్ష్మీనారాయణరెడ్డి, జనార్దన్, పల్లపాటి అవినాష్, మాజీ ఎంపీటీసీ ఉన్నం ప్రణీద, సన్నపురెడ్డి రమణమ్మ, జయమ్మ నాగమల్లీశ్వరి పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: ముక్తినూతలపాడులో ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఒంగోలు మండలం వైఎస్సార్ సీపీ కన్వీనర్ రాయపాటి అంకయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత కేకును కట్ చేసి పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులకు అందజేశారు. ఆయన మాట్లడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆకాల మృతిని జీర్ణించుకోలేక చనిపోయిన వారి కుంటుంబాలను ఓదార్చేందుకు అనుమతించని కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్సార్ సీపీ స్థాపించారన్నారు. 1,40,000 మందికి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి పర్మినెంట్ చేసే అవకాశం కలిగిందన్నారు. ఎస్.రామకృష్ణ, డి. వెంకట్రావు, కె.బ్రహ్మయ్య, ఎస్.అంజిబాబు, పి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.


ముక్తినూతలపాడులో మాట్లాడుతున్న రాయపాటి అంకయ్య


మద్దిపాడు: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండవ అప్పారావు

గుంటి గంగా భవానికి పూజలు

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

కార్మిక ఉద్యమాల్లో మహిళల పాత్ర కీలకం

ఒంగోలు సబర్బన్: కార్మిక ఉద్యమాల్లో మహిళల పాత్ర కీలకమని పోస్టల్ శాఖ ఎన్ఎఫ్‌పీఈ ఉద్యోగుల సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యదర్శి నాగలక్ష్మి అన్నారు. స్థానిక ఎస్ఆర్‌కేఎం హోటల్లో ఆదివారం ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమాల్లో మహిళల పాత్ర అన్న అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెమినార్‌కు ముఖ్య అతిథిగా నాగలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆమె మాట్లాడుతూ గతంలో పురుషులతో పోటీ పడుతూ ముందుకు పోతున్నామని చెప్పుకుంటూ వచ్చేవారమని, అయితే ప్రస్తుతం ఆ పరిస్థితులు మారాయన్నారు. అన్ని రంగాల్లో మహిళలు పురుషులను మించి పోయే పరిస్థితులు వచ్చాయని వెల్లడించారు. ఇంకా మహిళలను ప్రోత్సహిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని గుర్తు చేశారు. ఒంగోలు హెడ్ పోస్టల్ యూనియన్ నాయకులు పిడూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. తరువాత జీడీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. నాయకులు డీఏఎస్‌పీ ప్రసాదు, మోహన రావు, వెంకటేశ్వర్లు, పేరయ్య, పాండురంగారావు, రాజశేఖర్, కొండయ్య, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగలక్ష్మి, వేదికపై పోస్టల్ నాయకులు

ఘనంగా విశ్వభారతి వార్షికోత్సవం

దొనకొండ: విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు విని మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి తెలిపారు. స్థానిక అడ్డ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన విశ్వభారతి విద్యాలయం 6వ వార్షికోత్సవం కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి అధ్యక్షతన శనివారం రాత్రి జరిగింది. డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మండల విద్యాధికారి ఎన్.సాంబశివరావు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. దొనకొండ మారుమూల ప్రాంతంలో ఇలాంటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి బోధన, క్రమశిక్షణ అందించిన కరస్పాండెంట్ రామిరెడ్డిని డీఎస్పీ అభినందించారు. ఎంఈఓ సాంబశివరావు మాట్లాడుతూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల చదువు పెరిగేలా చూడాలని, స్టాఫ్‌కు మెరుగైన జీతాలు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ మిండాల నాగయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ గఫార్, ఎంపీటీసీలు గుంటు అజయ్, బండారు రాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి

భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు

కురిచేడు: మండలంలో పలుచోట్ల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ నిదానంపాటి లక్ష్మి అమ్మవారి ఉత్సవాలను స్థానిక కాలువ కట్ట, రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామోత్సవం జరిపించారు. ఆవులమంద, పడమర నాయుడుపాలెం, కల్లూరు గ్రామాల కూడలిలో కొండపై వేంచేసి వున్న శ్రీ బొల్లికొండరాయుడు తిరునాళ్ల నిర్వహించారు.


నిదానంపాటి లక్ష్మీ అమ్మవారికి మొక్కులు తీర్చుతున్న భక్తులు

మంత్రిని సన్మానించిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఆదివారం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్ ఘనంగా సన్మానించారు. తనకు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్ష పదవిని కేటాయించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

దొనకొండ: కార్యకర్తలు సమష్టిగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం దొనకొండలో నాయకులు, కార్యకర్తలో ఆయన సమావేశమై మాట్లాడారు. అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. గొంగటి శ్రీకాంత్ రెడ్డి, కందుల నారపురెడ్డి, గుంటు పోలయ్య, సర్పంచ్‌లు కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, మిండాల నాగయ్య, ఎంపీటీసీ గుంటు అజయ్, బండారు రాజు, వైస్ సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

తిరునాళ్లను ప్రశాంతంగా నిర్వహిస్తాం

దర్శి: పట్టణంలోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లను ప్రశాంతంగా నిర్వహి స్తామని దర్శి డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి అన్నారు. ఈ నెల 14వ తేదీన దర్శి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం సమావేశం నిర్వహించారు. సీఐ జె. రామకోటయ్య, ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

పేద యువతులకు ఉప సర్పంచ్ ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందిస్తున్న ఉప సర్పంచ్

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలో త్వరలో వివాహం చేసుకోనున్న ఇద్దరు పేద యువతులకు ఉప సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు దూదేకుల రసూల్ రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి సమక్షంలో నగదు అందజేశారు. తాను ఉప సర్పంచ్‌గా ఉన్నంత కాలం ఈ సాయం కొనసాగుతుందని చెప్పారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్లమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండహారతి పూజలు చేశారు.

చిన్నారికి ఉత్తమ గాయని అవార్డు

కురిచేడు: గ్రామానికి చెందిన ముక్తిపూడి పాల్‌కిరణ్ సదాకు స్టేట్‌బెస్ట్ లిటిల్ డివోషనల్ సింగర్ అవార్డును నెల్లూరు కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఉషాకిరణ్‌రాయి అందజేశారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు ఐఈఆర్ఎఫ్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. మహిళలు రెట్టింపు ఉత్సాహంతో తమ పనిలో ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగాలని కోరారు. హ్యూమన్‌రైట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జోసెఫ్, డాక్టర్ సామ్రాట్, డాక్టర్ శేఖర్, యం. కిరణ్‌బాబు పాల్గొన్నారు.